జేఎన్‌టీయూలో భారీగా బదిలీలు

కీలక స్థానాల్లో జగిత్యాల జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

ఆపద్ధర్మ పదవుల్లో ముగ్గురు

ఆచార్యులను కొనసాగిస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పలువురు అధికారులు, ఆచార్యులను బదిలీ చేస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎం.పద్మావతిని బ్యూరో ఆఫ్ ఇండస్ట్రీయల్ కన్సల్టెన్సీ సర్వీసెస్(బిక్స్) డిప్యూటీ డైరెక్టర్‌గా నియమించారు. ఆ స్థానంలో ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీలక్ష్మిని క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజీకి బదిలీ చేశారు. జగిత్యాల జేఎన్‌టీయూ కాలేజీలో ఫిజిక్స్ ప్రొఫెసర్ విజయకుమార్‌ను సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీకి, అక్కడి ఫిజిక్స్ విభాగాధిపతి సురేష్‌శ్రీపాదను జగిత్యాలకు బదిలీ చేశారు. జగిత్యాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న బెటీశాలినిని డిప్యుటేషన్‌పై సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీకి పంపారు.

జగిత్యాల ప్రొఫెసర్లకు రెడ్‌కార్పెట్..

జగిత్యాల జేఎన్‌టీయూ కాలేజీ నుంచి హైదరాబాద్ క్యాంపస్‌కు డిప్యుటేషన్ల వరద కొనసాగుతోంది. ఇప్పటికే జగిత్యాల కాలేజీ నుంచి సుమారు 30 మంది ప్రొఫెసర్లు హైదరాబాద్ క్యాంపస్‌లో డిప్యుటేషన్‌పై కొనసాగుతుండగా, తాజాగా అదే కాలేజీకి చెందిన మరో మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వసంత్ కుమార్ హైదరాబాద్ కాలేజీకి డిప్యుటేషన్‌పై వచ్చారు. అయితే.. క్యాంపస్‌లో ఉన్న ప్రొఫెసర్ల కంటే జగిత్యాల నుంచి వచ్చిన ప్రొఫెసర్లకు వర్సిటీ ఉన్నతాధికారులు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్యాంపస్‌లో విద్యార్థులకు బోధన కోసం కాకుండా.. కీలకమైన స్థానాల్లోపోస్టింగ్‌లు/పదవుల కోసమే జగిత్యాల నుంచి ప్రొఫెసర్లు డిప్యుటేషన్‌పై వస్తుండడాన్ని విద్యార్థి సంఘాలు ఆక్షేపిస్తున్నాయి. హైదరాబాద్ క్యాంపస్ కాలేజీకి డిప్యుటేషన్‌పై వస్తున్న జగిత్యాల ప్రొఫెసర్లకు డిప్యుటేషన్ ఆర్డర్‌తో పాటు పరీక్షల విభాగంలో కంట్రోలర్‌గానో, డైరెక్టరేట్లలో డైరెక్టర్ లేదా డిప్యూటీ డైరెక్టర్‌గానో నేరుగా పోస్టింగ్‌లు ఇస్తుండడంపై యూనివర్సిటీ వర్గాల నుంచి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పరీక్షల విభాగంలో ఏడుగురు అదనపు కంట్రోలర్లు ఉండగా, ఐదుగురు జగిత్యాల కాలేజీ నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన ప్రొఫెసర్లే కావడం గమనార్హం.

ఆపద్ధర్మ పదవుల్లో ఆచార్యులు..

యూనివర్సిటీలో కీలకమైన పదవుల్లో ఉన్న ఆచార్యుల పదవీకాలం ముగిసినప్పటికీ.. వారిని ఆయా పదవుల్లోనే ఆపద్ధర్మంగా కొనసాగిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేయడం యూనివర్సిటీ ఉద్యోగులను, అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ పదవీకాలం ఈనెల 7తో ముగియగా, తదుపరి అరేంజ్‌మెంట్ చేసే వరకు కొనసాగాలని తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. మాజీ వైస్‌చాన్స్‌లర్ హయాంలో ఏడాది కాలానికి నియమితులైన పరీక్షల విభాగం డైరెక్టర్, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ విషయంలోనూ యూనివర్సిటీ ఉన్నతాధికారులు ఇదే తరహా ఉత్తర్వులు జారీ చేశారని తెలిసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వర్సిటీ ఉన్నతాధికారులు ఆపద్ధర్మంగా వ్యవహరించడం అటు డైరెక్టర్లలోనూ ఇటు కిందిస్థాయి సిబ్బందిలోనూ సవాలక్ష సందేహాలకు కారణమవుతోంది. సదరు అధికారుల సేవలు వర్సిటీకి అవసరమని భావిస్తే మరో ఏడాది పొడిగించాల్సింది పోయి.. అయోమయంగా ఉత్తర్వులు జారీ చేయడం సమంజసంగా లేదని సిబ్బంది వాపోతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆ శాఖ అధికారి కొండాపూర్ ఏ.ఈ. రాకేష్ కుమార్ గౌడ్ తెలిపారు. 11కేవీ వివేకానందనగర్ ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం 33/11కేవీ ఎన్ఐఏ ఎస్ఎస్ పరిధిలోని బావర్చి హోటల్ లేన్, రైల్వే ట్రాక్, కమ్యూనిటీ హాల్, నియర్ శివ డీటీఆర్, రోడ్ నం. 5, 6, 7, 8, 9; వివేకానందనగర్‌లలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఉంటుందని రాకేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

దాడికి పాల్పడిన నిందితులను శిక్షించాలి



తోట రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ అన్నారు. సమాజంలో వ్యక్తులు, వ్యవస్థలు రాజ్యాంగం పరిధిలో నడుచుకున్నప్పుడు మాత్రమే మానవతా విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామన్నారు. నిందితులపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి చట్టం ప్రకారం శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠినమైన నిర్ణయం తీసుకోవాలన్నారు.



మూసాపేట్ జనతానగర్ మీ-సేవ కేంద్రం వద్ద ప్రజలు



బాలానగర్ మీ-సేవా కేంద్రం వద్ద రద్దీ

కిక్కిరిసిన మీ-సేవా కేంద్రాలు

- రేషన్‌కార్డు దరఖాస్తు కోసం బారులు తీరిన ప్రజలు
- దరఖాస్తు సర్వీస్ చార్జి రూ.45

కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీకాలనీ/బాలానగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వార్డు కార్యాలయం పక్కనే ఉన్న మీ-సేవ కేంద్రం మంగళవారం జనాలతో పూర్తిగా కిక్కిరిసిపోయింది. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, బాలానగర్ పరిసర ప్రాంతాల్లోని మీ-సేవ కేంద్రాలకు జనం క్యూ కట్టారు. ఉదయం 7 గంటల నుంచే రద్దీ నెలకొంది. కొందరు మీ-సేవ నిర్వాహకులు సర్వీస్‌చార్జి పేరుతో రూ.45 తీసుకున్నారని పలువురు ఆరోపించారు.

ప్రజల ఆగ్రహం

రాష్ట్రంలో ఇప్పటి వరకు రేషన్‌కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అమ్మా,నాన్నతో కలిపి ఉంటే అక్కడ పేరు, ఫొటో తొలగించకపోయినా, కొత్తగా పెళ్లైన అమ్మాయి కుటుంబంలో పేరు ఉంటే కొత్తగా దరఖాస్తు చేసుకున్నా పెండింగ్‌లోనే ఉంటుంది. అలాగే గతంలో కుటుంబం నుంచి పేరు చేయమని లేదా తొలగించడం, యాడ్ చేసుకోవడం కోసం రిక్వెస్ట్ పెట్టి ఉంటే కొత్త దరఖాస్తులు ఆన్‌లైన్‌లో తీసుకోవడం లేదు. దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ సమీపంలోని మీ-సేవా కేంద్రంలో రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణ

పిల్లలను యాడ్ చేసుకునేది ఎలా?



మాకు గత ప్రభుత్వ హయాంలో రేషన్‌కార్డు వచ్చింది. 2023లో మా పెద్ద అబ్బాయిని యాడింగ్ కోసం రిక్వెస్ట్ పెట్టాం. తాజాగా మా చిన్న అబ్బాయిని యాడ్ చేసుకుందాం అని మీ-సేవ కేంద్రానికి వస్తే దరఖాస్తు ఆన్‌లైన్‌లో తీసుకోవడం లేదు. ముందు పెట్టుకున్న దరఖాస్తు పెండింగ్‌లో ఉండగా.. కొత్తవి తీసుకోమని చెబుతున్నారు. మా పిల్లల పేర్లు రేషన్‌కార్డులో లేకపోతే ఆరోగ్యశ్రీ కూడా లేనట్టేనంట. తక్షణమే పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలి. వెంటనే పిల్లలను యాడ్ చేసుకునే అవకాశం కల్పించాలి. *గునిశెట్టి చాందిని, రాఘవేంద్ర కాలనీ, కైత్లాపూర్*

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో నివసించే కొర్లపాటి శేషారావు(40) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈస్ట్‌గోదావరి జిల్లా ఇతడి సొంత ఊరు. భాగ్యనగర్ కాలనీలో నలుగురితో కలిసి ఒక ఇంట్లో ఉంటూ ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


ఇంటర్నెట్ వాడకంపై అప్రమత్తంగా ఉండాలి



గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న డా.కరుణాకర్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నెట్ వినియోగంపై అప్రమత్తంగా ఉండకపోతే మానసికంగానే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతామని కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కరుణాకర్ అన్నారు. ఈ మేరకు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సేఫ్ ఇంటర్నెట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి, రాణి, నజీర్ తయారు చేసిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఇంటర్నెట్‌ను మంచికి మాత్రమే ఉపయోగించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. అలాగే తెలియని వారి నుంచి వచ్చే లింక్స్ ఓపెన్ చేయడం, మీ అకౌంట్‌లో తప్పుగా డబ్బులు పడ్డాయి మేము పంపించే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పంపమని కోరే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే ఆర్థికంగా నష్టపోతారని, ఆన్‌లైన్ పరిచయాలతో మానసికంగా ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు. ఇంటర్నెట్‌లో కాలం గడిపితే భవిష్యత్తులో అనార్థాలకు దారితీయడం తప్ప మరొకటి ఉండదన్నారు. సమాజంలో ఇంటర్నెట్ మోసాలపై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.

సమస్యలకు పరిష్కారం చూపుతా



సమస్యలు తెలుసుకుంటున్న బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): అపరిశుభ్రత, అంధకారం, వాకింగ్ ట్రాక్ తదితర సమస్యలకు పరిష్కారం చూపుతానని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ మేరకు మలేషియన్ టౌన్‌షిప్ ఎ పరిసర ప్రాంతాల్లో మంగళవారం స్థానికులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అక్కడి నివాసితులు లేవనెత్తిన అంశాలకు స్పష్టమైన హామీ ఇచ్చేందుకు బుధవారం జడ్సీ, డీసీలను కలుస్తామన్నారు. వీధి దీపాలు, పార్కు నిర్వాహణ, పారిశుధ్య సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, గాదె శివ చౌదరి, సంధ్య, మలేషియన్ టౌన్‌షిప్ అధ్యక్షులు సాయి చౌదరి, రవివర్మ, కాకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో ఇంత నిర్లక్ష్యమా?

అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై కూడా చర్యలు తీసుకోకపోతే ఎలా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ భువన విజయం గ్రౌండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావుతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పచ్చదనానికి ప్రాధాన్యత ఎక్కడ? పిల్లలు ఆడుకోవడానికి పరికరాలు ఏర్పాటు ఎక్కడ చేశారంటూ అధికారులను ప్రశ్నలతో ఎమ్మెల్యే ఉక్కిరిబిక్కిరి చేశారు. గ్రౌండ్‌లో వాహనాల పార్కింగ్, ప్రైవేటు కార్యక్రమాలకు అద్దెలు తీసుకునే సంస్కృతిని ఎప్పటినుంచి అలవర్చుకున్నారని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తుంటే అధికారులు అనాలోచితన నిర్ణయాల వల్ల కొత్త సమస్యలు వచ్చిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శంకర్, ఏఈ శ్రీనివాస్, నాయకులు అమిర్నేని సత్యనారాయణ, రాజేష్ రాయ్, వలవల నాయుడు, జన్ను సాయిశ్రీనివాస్, పవన్ కుమార్, రంగ మోహన్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.



భువన విజయంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మరో కార్యక్రమంలో..

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు.

పోలీసులపై దాడి కేసులో నిందితుడికి జీవిత ఖైదు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుళ్లపై దాడి కేసులో నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదును విధించింది. రంగారెడ్డి జిల్లా 9వ అదనపు సెషన్స్ న్యాయసేవాధికారి హరిత మంగళవారం కీలక తీర్పును వెల్లడించారు. రాజేంద్రనగర్‌కు చెందిన సర్దార్ చామకొర్తి అలియాస్ కరన్‌సింగ్ (19)కు కఠిన కారాగార శిక్షతో పాటు జీవితఖైదు, రూ.15వేల జరిమానా చెల్లించాలని తీర్పులో పేర్కొంది. సైబరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు(క్రైం నం. 22/2023)లో నిందితుడిగా ఉన్న కరన్‌సింగ్‌ను కానిస్టేబుళ్లు రాజునాయక్, విజయ్ కూకట్‌పల్లి ప్రాంతంలోని ఎల్లమ్మబండ సిక్కుకాలనీలో గుర్తించారు. అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా రాజునాయక్, విజయ్‌లపై కత్తితో దాడి చేశాడు. వారికి తీవ్ర రక్తస్రావమైంది. గాయపడిన కానిస్టేబుళ్లను ఆస్పత్రికి తరలించి, నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిపై క్రై నం.16/2023 అండర్ సెక్షన్ 307, 333 ఐపీసీ, ఆయుధాల చట్టం 1959లోని 25(1బీ)(బీ) కింద కేసు నమోదు చేశారు. నిందితుడు సర్దార్ చమకొర్తి అలియాస్ కరణ్ సింగ్‌ను 2023 జనవరి 5న అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్‌ను దాఖలు చేశారు. విచారణ సమయంలో సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నిందితుడిని దోషిగా కోర్టు నిర్ధారించింది. నిందితుడికి కఠిన కారాగార శిక్షతో పాటు జీవిత ఖైదును విధించింది. అదనంగా రూ.15వేల జరిమానాను విధించిందని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

అక్రమ నిర్మాణ స్లాబ్‌లు కూల్చివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఈడబ్ల్యూఎస్ 1076లో స్లాబ్ కూల్చివేత

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : సీజ్ చేసినా పనులు యథాతథం! అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ఆదివారం ప్రచురితమైన కథనానికి మూసాపేట్ సర్కిల్ అధికారులు స్పందించారు. టెంపుల్ బస్టాపు ఎదురుగా ఉన్న ఈడబ్ల్యూఎస్ ప్లాట్ నంబర్ 1076లో 66 గజాల్లో ఎనిమిది అంతస్తులకు ప్లాన్ చేయగా అధికారులు సీజ్ చేశారు. భవనాన్ని సీజ్ చేసినా కొత్తగా మరో స్లాబ్ వేయడం, పనులు యథావిధిగా చేయడాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం కూకట్‌పల్లి జోన్ ఎస్‌టీఎఫ్(స్పెషల్ టాస్క్ ఫోర్స్) టీం సదరు భవనంలోని రెండు స్లాబ్‌లను కూల్చివేశారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం కాకుండా నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేయడం, నిర్మాణాలను కూలగొడతామని మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భారతి వంశీకృష్ణ స్పష్టం చేశారు.



బాలానగర్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వందశాతం అభివృద్ధి ఎక్కడ చేశారో చూపాలి

బాలానగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. మంగళవారం ఉదయం బాలానగర్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఓట్లను దండుకునేందుకు అసెంబ్లీ ఎన్నికల ముందు 90 శాతం అభివృద్ధి పూర్తయ్యిందని ఢంకా భజాయించి చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు అభివృద్ధి 60 శాతమే జరిగిందని మాట మార్చడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న కృష్ణారావు వంద శాతం అభివృద్ధి ఎక్కడ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య, ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్, శేఖర్ పాల్గొన్నారు.

బల్దియా స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నామినేషన్ దాఖలు చేసిన కార్పొరేటర్ జూపల్లి

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): బల్దియా స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా కూకట్‌పల్లి కార్పొరేటర్(121వ డివిజన్) జీహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీలో ఏ పార్టీకి ఎక్కువగా సీట్లు లభిస్తే వారే విజయం సాధిస్తారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో బీఆర్ఎస్‌కు 42మంది కార్పొరేటర్లు, ఎంఐఎంకు 41, బీజేపీకి 39, కాంగ్రెస్‌కు 24మంది సభ్యులు ఉన్నారు. 15మంది స్టాండింగ్ కమిటీ సభ్యుల కోసం పార్టీలు ఇప్పటికే వ్యూహాలు రచిస్తున్నాయి. బీఆర్ఎస్ అత్యధికంగా కార్పొరేటర్లను కలిగి ఉండటంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం బాలనగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డితో కలిసి నామినేషన్ సమర్పించిన జూపల్లి గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.

నల్లపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంగారెడ్డి జిల్లాలోని శేర్‌ఖాన్‌పల్లిలో కొలువు దీరిన పలుగుమీది నల్లపోచమ్మ దేవాలయాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు.



ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కల్పిస్తున్న బాలానగర్ సీఐ నర్సింహరాజు

ట్రాన్స్‌జెండర్లకు అవగాహనా సదస్సు

బాలానగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌జెండర్లు సమాజంలో ఒకరిగా జీవిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు సూచించారు. మంగళవారం సాయంత్రం బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి గుడేన్‌మెట్, గౌతమీనగర్ తదితర ప్రాంతాల్లో నివాసముండే ట్రాన్స్‌జెండర్లకు బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో ప్రొటెక్షన్ ఆఫ్ ట్రాన్స్‌జెండర్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్లపైన బహిరంగ భిక్షాటనపై నిషేధం విధించినట్లు తెలిపారు. ఎవరైనా భిక్షాటన చేస్తూ కనిపించినా, వాహనదారులను, ప్రజలను ఇబ్బందికి గురిచేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అథ్లెటిక్ పోటీల విజేతలను అభినందిస్తున్న డీఎం హరి, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, రాజేశ్వరి తదితరులు

అథ్లెటిక్ పోటీల్లో సత్తాచాటిన కండక్టర్లు

బాలానగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలలో కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో మహిళా కండక్టర్లు సత్తాచాటారు. ఇటీవల కేరళలో జరిగిన 6వ నేషనల్ అథ్లెటిక్ టోర్నమెంట్‌లో కండక్టర్ మంజుల షాట్‌పుట్‌లో రన్నర్‌గా సిల్వర్ మెడల్‌ను, హైజంప్‌లో 3వ విజేతగా సిల్వర్ మెడల్‌ను సాధించారు. మరో కండక్టర్ ఎ.శ్రీదేవి 300 మీటర్ల హడెల్స్‌లో రన్నర్‌గా సిల్వర్ మెడల్‌ను సాధించారు. అథ్లెటిక్‌లో ప్రతిభను కనబరిచిన వీరిని డిపోలో డీఎం డి.హరి మంగళవారం అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ రాజేశ్వరి, డిపో ఉద్యోగులు, కండక్టర్లు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇంద్రన్ననగర శాఖ ఆధ్వర్యంలో సీపీఐ సభ్యత్వ నమోదును మంగళవారం నిర్వహించారు. శ్రీశ్రీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఇంద్రన్ననగర్ శాఖ కార్యదర్శి దావీద్ పలువురికి సభ్యత్వాలు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జి.కృష్ణ, చంద్రమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.



అతిథుల చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న రాహుల్ సోడాదసి

ఉత్తమ పేపర్ ప్రజెంటేషన్ అవార్డు

బాలానగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మహేంద్ర యూనివర్సిటీకి చెందిన ఎంటెక్ విద్యార్థి రాహుల్ సోడాదసి అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో స్మార్ట్ నగరాలపై జరిగిన సదస్సులో ఉత్తమ పేపర్ ప్రజెంటేషన్ చేసి బహుమతిని గెలుచుకున్నాడు. ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు సీఐఎస్ఎస్సీ 2025 అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్(ఏఎస్సీఈ) భాగస్వామ్యంతో పంజాబ్ చండిగఢ్ నోవాటెల్ హోటల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా 296 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో 'పర్యావరణ స్పృహతో పట్టణ వాతావరణాలను సృష్టించడం ఎలా' అనే అంశంపై మహేంద్ర యూనివర్సిటీలో ఎంటెక్ చదువుతున్న బాలానగర్ విద్యార్థి రాహుల్ ఐట్రాకర్‌ను ఉపయోగించి ద్విచక్రవాహనాలలో డ్రైవర్ డిస్ట్రక్షన్లను అర్థం చేసుకోవడం ఎలా అనే అంశాన్ని ప్రజెంట్ చేసి అందరినీ మెప్పించారు. రహదారి భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను తగ్గించడం, స్థిరమైన సమాజ వాతావరణానికి దోహదపడుతుందని చేసిన ప్రజెంటేషన్‌కు రాహుల్‌ను, మరో విద్యార్థి సామ్యుల్‌ను మహేంద్ర యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.సలాది సుబ్బారావు అభినందించారు.



పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలి

● పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం ఆడిట్‌పేరాలపై అసెంబ్లీ భవనాల కమిటీ హాల్ నెం-1లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన మంగళవారం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో సభ్యులు టి.భానుప్రసాదరావు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, అహ్మదిబిన్ అబ్దుల్లా బాలల, అకౌంటెంట్ జనరల్ పి.మాధవి, అసెంబ్లీ లేజీస్లేచర్ డాక్టర్ వి.నర్సింహచార్యులు, వైద్యఆరోగ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెండ్ చోంగ్తు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని పేద ప్రజలు ఎవరు వైద్యం కోసం ఇబ్బంది పడవద్దన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షల కోసం వచ్చేవారికి అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, వైద్య పరీక్షలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా చూడాలన్నారు. అన్ని పరీక్షలు ఒకేచోట జరిగేలా చర్యలు తీసుకోవాలని, కొండాపూర్‌లోని జిల్లా ఆస్పత్రి నిర్వహణను మెరుగుపరచాలని, బస్తీ దవాఖానాల్లో వైద్య నిర్వహణ పనితీరు మెరుగుపర్చాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. అడిట్ పేరా 3.7క్రియ రహిత పరికరాలు, అడిట్ పేరా 3.5 మానసిక ఆరోగ్య సంస్థలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు గురించి, అడిట్ పేరా 3.10 పీజీ సీట్ల పెంపు కోసం ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

బిల్డర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నేరేడ్కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 9న గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి అసోసియేషన్ కుటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని సందడి చేశారు. పిల్లలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేరేడ్కో జాతీయ అధ్యక్షుడు హరిబాబు, భారతీయం సత్యవాణి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేక విజయసాయి, అసోసియేషన్ ప్రతినిధులు, చైర్మన్ ప్రేమ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సత్యం శ్రీరంగం, ప్రెసిడెంట్ బి.లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కేవీ ప్రసాద్‌రావు, ట్రెజరర్ సుభాష్‌బాబు, ఫౌండర్ కమిటీ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంగారెడ్డి జిల్లాలోని శేర్‌ఖాన్‌పల్లిలో కొలువుదీరిన పలుగు మీది నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆయన తెలిపార. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): సీపీఐ కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇంద్రన్న నగర శాఖ సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం శ్రీశ్రీ నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఇంద్రన్ననగర్ శాఖ కార్యదర్శి దావీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వాలు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ, చంద్రమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోన్ చూడొద్దన్నందుకు యువకుడి ఆత్మహత్య

మియాపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఫోన్ చూడోద్దంటూ తల్లి మందలించడంతో కుమారుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మియాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల ప్రకారం మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూ హాఫీజ్‌పేట మార్తండనగర్‌లో రత్నప్రభ కుమారుడు శౌర్యసింగ్(17), ఇద్దరు కూతుళ్లతో కలిసి నివాసముంటుంది. బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తుంది. సోమవారం సాయంత్రం ఫోన్ పట్టుకున్న కుమారుడు శౌర్యసింగ్‌ను ఎప్పుడు ఫోన్ పటుకొని ఎందుకు కూర్చుంటున్నావంటూ మందలించింది. దీంతో గదిలోకి వెళ్లి తలుపు గడియవేసుకొని చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు శౌర్యసింగ్‌ను కొండాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా అరెస్టు

రాయదుర్గం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొండాపూర్ రాఘవేంద్రకాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం దాడి చేసి ఇద్దరు విటులు, ఇద్దరు మహిళలు, సబ్ ఆర్గనైజర్ వెంకన్నబాబు అదుపులోకి తీసుకోగా ప్రధాన నిర్వాహకుడు విక్కీ పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మహిళలను సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు.



షాపూర్‌నగర్ మీసేవ కేంద్రం వద్ద దరఖాస్తుదారులు



షాపూర్‌నగర్ మీసేవా కేంద్రం స్టాల్స్ వద్ద గుమిగూడిన జనం

దరఖాస్తుల కోసం జనం బారులు

- మీసేవ కౌంటర్లలో సరిపడినంత సిబ్బంది కరువు
- సతాయిస్తున్న కంప్యూటర్లు
- గంటల కొద్దీ క్యూలో నిలబడాల్సి వస్తోంది

షాపూర్‌నగర్, 11 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డు దరఖాస్తుల కోసం షాపూర్‌నగర్, చింతల్, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్, గాజులరామారం, జీడిమెట్ల డివిజన్లలో మీసేవా కేంద్రాల వద్ద లబ్దిదారులు మంగళవారం బారులు తీరారు. కౌంటర్ల వద్ద సిబ్బంది సరిపడలేరని, గంటలకొద్దీ క్యూలో వేచి ఉండాల్సి వస్తోందని దరఖాస్తుదారులు మండిపడ్డారు. కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు సరిగా పనిచేయకపోవడంతో ఎక్కువ సమయం పడుతుందని కొందరు అంటున్నారు. దరఖాస్తుకు రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారని తెలిపారు. పలు కాలనీలు, బస్తీల నుంచి వచ్చిన ప్రజలు వారితోపాటు ఇంటివద్ద ఎవరూ లేకపోవడంతో చిన్న పిల్లలను తీసుకువచ్చారు. ఓ మీసేవా కేంద్రం ముందు పార్కుచేసిన బైక్‌పై ఓ బాలుడు ఎండలోనే నిద్రపోవడం పలువురిని ఆవేదనకు గురిచేసింది.



బైకు పైనే ఎండలో నిద్రపోతున్న బాలుడు

ఉదయం నుంచి ఇక్కడే ఉన్నా



రేషన్‌కార్డు మార్పుకోసం ఉదయం నుంచి మీసేవ వద్దనే పడిగాపులు కాస్తున్నానని గాజులరామారం డివిజన్ రోడామిస్త్రీకి చెందిన సురేష్ తెలిపాడు. కార్డులో పేరు మార్పుకోసం ధరఖాస్తు చేసుకొనేందుకు వచ్చానని, కంప్యూటర్స్ అప్ అండ్ డౌన్ కావడంతో ఒక్కొక్కరికి ఎక్కువ సమయం పడుతోందన్నాడు. మీసేవ కేంద్రాల్లో సరిపడ కౌంటర్స్ లేకపోవడంతోనే ఆలస్యం జరుగుతోంది. మీసేవలో కౌంటర్లు పెంచితే బాగుంటుంది. *- సురేష్, రోడామిస్త్రీనగర్*

రెండుసార్లు చేసినా రాలేదు



రెండుసార్లు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు రాలేదు. మంగళవారం దరఖాస్తు చేసుకోవడానికి వెళితే మీసేవ వద్ద జనం ఎక్కువగా ఉన్నారు. కొద్దిగా జనం తగ్గిన తర్వాత వచ్చి దరఖాస్తు చేసుకోవాలి. *- లింగయ్య, గాజులరామారం*

సర్వేలో పేరు లేదు



మూడు రోజుల క్రితం మీసేవలో దరఖాస్తు చేసుకునేందుకు వెళితే వెబ్‌సైట్ ఓపెన్ కావడంలేదని చెప్పారు. మంగళవారం వెళితే ప్రజాపాలన, మీ సేవ ద్వారా గతంలో దరఖాస్తు చేసుకుంటే అవసరం లేదంటూనే.. మీకు ఇష్టం ఉంటే ఇప్పుడు చేసుకోమని మీసేవ కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టంగా తెలపాలి. రేషన్ కార్డుల సర్వే మా బస్తీలో నిర్వహించారు. అందులో మా పేరు రాలేదు. *- సునీల్ రంగారెడ్డినగర్*

అదనంగా వసూలు చేస్తే చర్యలు

● ఏసీఎస్‌ఓ కళ్యాణ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మంగళవారం ప్రభుత్వం సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కేంద్రాలను ఆదేశించింది. దీంతో ఎంతోకాలంగా రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదల ఆశలు నెరవేరినట్లయింది. అయితే రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీసేవా కేంద్రాలకు వెళ్లిన ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కొత్త కార్డు కోసమైనా, పేర్లను అదనంగా చేర్చేందుకైనా నిర్వాహకులు దరఖాస్తు ఫారంతో కలిపి రూ. 45ల నుంచి రూ.50ల వరకు తీసుకోవాల్సి ఉంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఫారానికి రూ.10, దరఖాస్తు చేయడానికి రూ.70 నుంచి రూ.110 వరకు వసూలు చేస్తున్నారని పేరు చెప్పేందుకు ఇష్టపడని పేదలు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అదనపు వసూళ్లను అరికట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గణేష్‌నగర్ మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన పేదలు

దరఖాస్తుకు కావాల్సినవి

నూతనంగా దరఖాస్తు చేసుకునే వారు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్, నివాసం ఉంటున్న విద్యుత్ బిల్లు, గ్యాస్ బిల్లు జతపరచాలి. అదేవిధంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడంతో పాటు చిరునామా మార్పుకోసం పాత రేషన్‌కార్డు నంబరు, కార్డు హోల్డర్ ఆధార్‌కార్డుతో పాటు రేషన్‌కార్డులో చేర్చాల్సినవారి ఆధార్‌కార్డు, విద్యుత్ బిల్లు, గ్యాస్ బిల్లు జతపరచాలి.

రూ. 50 మాత్రమే చెల్లించాలి

ఈ విషయంపై బాలానగర్ పౌరసరఫరాల శాఖాధికారి కళ్యాణ్‌ను వివరణ కోరగా రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకునే వారు సుమారు రూ.45లు నుంచి రూ. 50లు మాత్రమే మీ సేవ నిర్వాహకులకు చెల్లించాలి. అలాగే దీనికి సంబంధించిన రశీదును తప్పని తీసుకోవాలి. అదనంగా తీసుకుంటే నిర్వాహకులపై చర్యలు తప్పవు. *- కళ్యాణ్, పౌరసరఫరాల శాఖాధికారి, బాలానగర్*

శేరిలింగంపల్లి జోన్‌లో బల్దియా కమిషనర్ పర్యటన

గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని కూడళ్లను అభివృద్ధి పరచాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ ఇలంబర్తి అన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమిషనర్ ఇలంబర్తి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ సీపీ జోయస్ డేవిడ్, ప్రాజెక్ట్ సీఈ భాస్కర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఐటీ జంక్షన్, గచ్చిబౌలి జంక్షన్, రాడిసన్ జంక్షన్ వద్ద హెచ్‌సిటీ పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి కూడళ్ల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా కూడళ్లను విస్తరించాలని వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వాహన దారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఐటీ జంక్షన్‌లో చేపడుతున్న ఫ్లై ఓవర్, అండర్‌పాస్ నిర్మాణాల కోసం ఆస్తుల సేకరణ, ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు. కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



కూడళ్లను పరిశీలిస్తున్న బల్దియా కమిషనర్ ఇలంబర్తి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, తదితరులు



కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీ నాయకులు

కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి శుభాకాంక్షలు

రాయదుర్గం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కార్పొరేటర్‌గా నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నాలుగేళ్లలో జీహెచ్ఎంసీ నుంచి రూ.107 కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ నంచి రూ. 44 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేశామన్నారు. తాను కార్పొరేటర్‌గా డివిజన్ పరిధిలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, అంతర్గత రోడ్లు, పార్కుల అభివృద్ధి, మోడరన్ డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): డైమండ్‌హిల్స్ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. గోపన్‌పల్లితండా, డైమండ్‌హైట్స్ జవహర్‌నవోదయ స్కూల్, నల్లగండ్ల హుడా అపర్ణమాల్‌లో విద్యుత్ ఉండదన్నారు. ఎన్టీఆర్‌నగర్ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో 11 నుంచి 2 గంటల వరకు గోపన్‌పల్లితండా, ప్రష్టిమవిల్లాస్, ఎన్టీఆర్‌నగర్, తాజ్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

ముగిసిన సౌత్‌జోన్ స్పోర్ట్స్ మీట్

గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని స్టేడియంలో సెంట్రల్ రెవెన్యూ స్పోర్ట్స్ కల్చరల్ బోర్డ్ నిర్వహించిన 54వ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ 2024-25 మంగళవారంతో ముగిసింది. రన్నింగ్, స్విమ్మింగ్, జావెలిన్‌త్రో, షాట్‌పుట్ వంటి పోటీలు నిర్వహించారు. చివరి రోజు కార్యక్రమానికి ఇన్‌కామ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ బికె రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న బికె రావు

సమస్యల నుంచి ఉపశమనానికి ధ్యానమే మార్గం

● హైసియా సదస్సులో దాజీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఏఐ (కృత్రిమ మేధస్సు) బాహ్య సమాచారం సేకరించి, క్రోడీకరించి మనకు అందిస్తే, అసలైన జ్ఞానం మాత్రం మన లోపల ఉన్న తెలివితేటలను ఉపయోగించుకోవడంలోనే ఉంది. అభివృద్ధి నుంచి ఆధ్యాత్మికత వేరుగా ఏమీ ఉండదు. బదులుగా, మరింత సమతుల్యమైన, అర్థవంతమైన ఉనికిని రూపొందించే పరిజ్ఞానం పొందడానికి మాత్రం ఇది కీలకం' అని అన్నారు హార్ట్‌ఫుల్‌నెస్ మార్గదర్శకులు, శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షులు దాజీ. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో మంగళవారం జరిగిన 32వ హైసియా జాతీయ సదస్సు, అవార్డులు 2025లో ఆయన పాల్గొన్నారు. 'హార్ట్‌ఫుల్ ప్రక్రియల ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగా మారడం' అనే అంశంపై ఆయన మాట్లాడారు.

ఏఐ అపూర్వమైన ప్రయోజనాలను తీసుకువస్తుందన్న దాజీ, ఏఐ స్వీకరణ ఇటీవలి కాలంలో అపూర్వంగా పెరిగిందన్నారు. ఏఐ మనకు ప్రయోజనాలతో పాటుగా అనిశ్చితి, అంతరాయాలను కూడా తీసుకువస్తుందన్న ఆయన, గణనీయమైన రీతిలో మానసిక, భావోద్వేగ సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ యుగంలో స్పష్టత, ప్రశాంతతకు ధ్యానమే తోడ్పడతుందని ఉద్బోధించారు.

ఓపెన్ ఏఐకు చెందిన పబ్లిక్ పాలసీ, పార్టనర్‌షిప్స్ లీడ్ ప్రగ్యా మిశ్రాతో జరిపిన సంభాషణలో ఆయన మాట్లాడుతూ మానవ స్పృహను కోల్పోకుండా ఏఐ యుగంలో అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించేందుకు అంతర్గత ప్రశాంతత, స్వీయ అవగాహన పై దృష్టి సారించాలన్నారు. అంతర్గత నిశ్చలతను పెంచుకోవడం ద్వారా మనం ఉత్పాదకత, సృజనాత్మకతను మెరుగుపర్చుకోగలమని చెప్పిన దాజీ, నమ్మకమనేది ఓ ప్రారంభం మాత్రమేనని, అసలైన పరివర్తన అనేది నమ్మకం నుంచి అనుభవం వైపునకు వెళ్లినప్పుడే జరుగుతుందన్నారు. ఈ సందర్భంలోనే ఒత్తిడి అనేది జీవితంలో ఓ భాగమని, కానీ దానిపై దృష్టి సారించినప్పుడు దానిని నిరోధించడం కంటే స్వీకరించడం నేర్చుకుంటారన్నారు. కార్యక్రమంలోనే దాజీ రచించిన 'ది పవర్ ఆఫ్ పారడాక్స్' పుస్తకావిష్కరణ కూడా జరిగింది. సైయెంట్ సంస్థ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్ రెడ్డి, ఐఎస్ఎఫ్ ఫౌండర్ జె ఏ చౌదరి, ఎస్టీపీఐ హైదరాబాద్ నుంచి కవిత తదితరులు పాల్గొన్నారు.



'ది పవర్ ఆఫ్ పారడాక్స్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దాజీ, తదితరులు

జేఎన్‌టీయూలో భారీగా బదిలీలు

- కీలకస్థానాల్లో జగిత్యాల జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు
- ఆపద్ధర్మ పదవుల్లో ముగ్గురు ఆచార్యులను కొనసాగిస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పలువురు అధికారులు, ఆచార్యులను బదిలీ చేస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎం.పద్మావతిని బ్యూరో ఆఫ్ ఇండస్ట్రీయల్ కన్సల్టెన్సీ సర్వీసెస్(బిక్స్) డిప్యూటీ డైరెక్టర్‌గా నియమించారు. ఆ స్థానంలో ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీలక్ష్మిని క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజీకి బదిలీ చేశారు. జగిత్యాల జేఎన్‌టీయూ కాలేజీలో ఫిజిక్స్ ప్రొఫెసర్ విజయకుమార్‌ను సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీకి, అక్కడి ఫిజిక్స్ విభాగాధిపతి సురేష్‌శ్రీపాదను జగిత్యాలకు బదిలీ చేశారు. జగిత్యాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న బేబీశాలినిని డిప్యుటేషన్‌పై సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీకి పంపారు.

జగిత్యాల ప్రొఫెసర్లకు రెడ్‌కార్పెట్..

జగిత్యాల జేఎన్‌టీయూ కాలేజీ నుంచి హైదరాబాద్ క్యాంపస్‌కు డిప్యుటేషన్ల వరద కొనసాగుతోంది. ఇప్పటికే జగిత్యాల కాలేజీ నుంచి సుమారు 30 మంది ప్రొఫెసర్లు హైదరాబాద్ క్యాంపస్‌లో డిప్యుటేషన్‌పై కొనసాగుతుండగా, తాజాగా అదే కాలేజీకి చెందిన మరో మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వసంత్ కుమార్ హైదరాబాద్ కాలేజీకి డిప్యుటేషన్‌పై వచ్చారు. అయితే.. క్యాంపస్‌లో ఉన్న ప్రొఫెసర్ల కంటే జగిత్యాల నుంచి వచ్చిన ప్రొఫెసర్లకు వర్సిటీ ఉన్నతాధికారులు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్యాంపస్‌లో విద్యార్థులకు బోధన కోసం కాకుండా.. కీలకమైన స్థానాల్లోపోస్టింగ్‌లు/పదవుల కోసమే జగిత్యాల నుంచి ప్రొఫెసర్లు డిప్యుటేషన్‌పై వస్తుండడాన్ని విద్యార్థి సంఘాలు ఆక్షేపిస్తున్నాయి. హైదరాబాద్ క్యాంపస్ కాలేజీకి డిప్యుటేషన్‌పై వస్తున్న జగిత్యాల ప్రొఫెసర్లకు డిప్యుటేషన్ ఆర్డర్‌తో పాటు పరీక్షల విభాగంలో కంట్రోలర్‌గానో, డైరెక్టరేట్లలో డైరెక్టర్ లేదా డిప్యూటీ డైరెక్టర్‌గానో నేరుగా పోస్టింగ్‌లు ఇస్తుండడంపై యూనివర్సిటీ వర్గాల నుంచి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పరీక్షల విభాగంలో ఏడుగురు అదనపు కంట్రోలర్లు ఉండగా, ఐదుగురు జగిత్యాల కాలేజీ నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన ప్రొఫెసర్లే కావడం గమనార్హం.

ఆపద్ధర్మ పదవుల్లో ఆచార్యులు..

యూనివర్సిటీలో కీలకమైన పదవుల్లో ఉన్న ఆచార్యుల పదవీ కాలం ముగిసినప్పటికీ.. వారిని ఆయా పదవుల్లోనే ఆపద్ధర్మంగా కొనసాగిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేయడం యూనివర్సిటీ ఉద్యోగులను, అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ పదవీకాలం ఈనెల 7తో ముగియగా, తదుపరి అరేంజ్‌మెంట్ చేసే వరకు కొనసాగాలని తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. మాజీ వైస్‌చాన్స్‌లర్ హయాంలో ఏడాది కాలానికి నియమితులైన పరీక్షల విభాగం డైరెక్టర్, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ విషయంలోనూ యూనివర్సిటీ ఉన్నతాధికారులు ఇదే తరహా ఉత్తర్వులు జారీ చేశారని తెలిసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వర్సిటీ ఉన్నతాధికారులు ఆపద్ధర్మంగా వ్యవహరించడం అటు డైరెక్టర్లలోనూ ఇటు కిందిస్థాయి సిబ్బందిలోనూ సవాలక్ష సందేహాలకు కారణమవుతోంది. సదరు అధికారుల సేవలు వర్సిటీకి అవసరమని భావిస్తే మరో ఏడాది పొడిగించాల్సింది పోయి.. అయోమయంగా ఉత్తర్వులు జారీ చేయడం సమంజసంగా లేదని సిబ్బంది వాపోతున్నారు.



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

అంతర్గత రోడ్డులో డ్రైనేజీ నిర్మించాలి



ఇళ్ల ముందే పారుతున్న మురుగునీరు

గాజులరామారం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఇళ్లముందు వరదలా పారుతున్న మురుగునీటితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్డుపైనే పారుతోంది. బయటకు రావాలంటేనే ముక్కు మూసుకొని రావాల్సి వస్తుందని బస్తీవాసులు వాపోతున్నారు. ఈ దుర్వాసనతో చిన్నపిల్లలు, పెద్దవారు అనారోగ్యాల బారిన పడుతున్నారని, సాయంత్రం దోమల బెడద తప్పడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. దీనికి తోడు రోడ్లన్నీ గుంతలమయంగా మారడంతో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి, కైసర్‌నగర్‌లో అంతర్గత రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



హెచ్ఏఎల్ కాలనీ వద్ద రోడ్డుపై పారుతున్న తాగునీరు

తాగునీటి లీకేజీలను అరికట్టాలి

షాపూర్‌నగర్, 11 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): గాజులరామారం, సూరారం డివిజన్లలోని పలు ప్రాంతాల్లో నిత్యం తాగునీరు వృథాగా పోతుంది. ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గాజులరామారం ప్రధాన రహదారిలోని సంజయ్‌గాంధీనగర్ ఏడుగుళ్ల రోడ్డు ప్రధాన రహదారిలో నీరు లీకేజీ కారణంగా రోడ్డంతా చిత్తడిగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హెచ్ఏఎల్‌కాలనీ కమాన్‌కు సమీపంలో సీఎంఆర్ స్కూల్ వెనుక, సీఎంఆర్ స్కూల్ ప్రధాన గేటు ఎదురుగా ఉన్న రోడ్డులో తాగునీరు వదిలినప్పుడు రోడ్డుపాలవుతోంది. లైన్‌మన్‌లు, సిబ్బందికి తెలియజేసినా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి లీకేజీలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు పనులు పూర్తిచేయాలని వినతి



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

దుండిగల్, 11ఫిబ్రవరి(ఆంధ్రజ్యోతి): అధికారుల సమన్వలోపంతో రోడ్డు పనులు నత్తనడకన సాగడం వల్ల ప్రజలు ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా రోడ్డు భవనాలు, సినిమాఫోటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మల్లంపేట్ అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి బాచుపల్లి వెళ్లే రోడ్డును హెచ్‌డీఏ, వాటర్‌వర్క్స్ అధికారుల సమన్వలోపం, నిధులు లేక రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రికి కొలన్ వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఈ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దనోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.



నూతన కమిటీ ఎన్నిక

జీడిమెట్ల డివిజన్‌లోని గార్డెన్‌బస్తీ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కెంఎం ప్రతాప్‌గౌడ్‌ను కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉప్పల హరి, వేణుగోపాల, బస్తీ వాసులు పాల్గొన్నారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)



రమేష్‌ను శాలువాతో సన్మానిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

మానసిక దృఢత్వానికి క్రీడలు తోడ్పడతాయి

నిజాంపేట్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయని నిజాంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్‌లో జరిగిన బాడీ లిఫ్టింగ్ పోటీల్లో నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పకు చెందిన రమేష్ మొదటి బహుమతి పొందారు. ఈ సందర్భంగా రమేష్ కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశాడు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సుదర్శన్, దామోదర్ పాల్గొన్నారు.

విదేశీ సిగరెట్ల విక్రయం

- వ్యాపారి, ఆటోడ్రైవర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా విదేశీ సిగరెట్లు విక్రయిస్తున్న వ్యక్తితోపాటు అతడికి సహకరిస్తున్న ఆటోడ్రైవర్‌ను సౌత్ వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, హబీబ్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిజామాబాద్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్ నగరానికి వచ్చి, ఆగాపురాలో ఎస్ఎన్ ట్రేడర్స్ పాన్ మసాలా పేరుతో దుకాణం నిర్వహిస్తున్నాడు. వస్తున్న లాభాలు సరిపోకపోవడంతో ఢిల్లీ వ్యాపారులు, గుజరాత్ ప్రాంతానికి చెందిన రమేష్ అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకే విదేశీ సిగరెట్లు కొనుగోలు చేస్తాడు. ట్రాన్స్‌పోర్ట్‌లో నగరానికి తీసుకొచ్చిన ఇమ్రాన్, హబీబ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ అయూబ్ సాయంతో నగరంలో పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. కస్టమ్ పన్ను, జీఎస్టీ చెల్లించకుండా కొనుగోలు చేసిన సిగరెట్లు కావడంతో తక్కువ ధరకు వస్తాయి. ఈ సిగరెట్లను నగరంలో అధిక ధరలకు విక్రయిస్తూ ఇమ్రాన్ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇతడి దందాపై పక్కా సమాచారమందుకున్న టాస్క్‌ఫోర్స్ హబీబ్‌నగర్ పోలీసులతో కలిసి ఇతడి గోదాంపై దాడి చేశారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విదేశీ సిగరెట్లతో పాటు వాటిని తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకున్నారు.



షాపూర్‌నగర్ మీసేవా కేంద్రం వద్ద దరఖాస్తుదారులు



షాపూర్‌నగర్ మీసేవా కేంద్రం స్టాల్స్ వద్ద గుమిగూడిన జనం

దరఖాస్తుల కోసం జనం బారులు

- మీసేవ కౌంటర్లలో సరిపడినంత సిబ్బంది కరువు
- సతాయిస్తున్న కంప్యూటర్లు
- గంటల కొద్దీ క్యూలో నిలబడాల్సి వస్తోంది



బైకు పైనే ఎండలో నిద్రపోతున్న బాలుడు

షాపూర్‌నగర్, 11 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డు దరఖాస్తుల కోసం షాపూర్‌నగర్, చింతల్, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్, గాజులరామారం, జీడిమెట్ల డివిజన్లలో మీసేవా కేంద్రాల వద్ద లబ్దిదారులు మంగళవారం బారులు తీరారు. కౌంటర్ల వద్ద సిబ్బంది సరిపడలేరని, గంటలకొద్దీ క్యూలో వేచి ఉండాల్సి వస్తోందని దరఖాస్తుదారులు మండిపడ్డారు. కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు సరిగా పనిచేయకపోవడంతో ఎక్కువ సమయం పడుతుందని కొందరు అంటున్నారు. దరఖాస్తుకు రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారని తెలిపారు. పలు కాలనీలు, బస్తీల నుంచి వచ్చిన ప్రజలు వారితోపాటు ఇంటివద్ద ఎవరూ లేకపోవడంతో చిన్న పిల్లలను తీసుకువచ్చారు. ఓ మీసేవా కేంద్రం ముందు పార్కుచేసిన బైక్‌పై ఓ బాలుడు ఎండలోనే నిద్రపోవడం పలువురిని ఆవేదనకు గురిచేసింది.

ఉదయం నుంచి ఇక్కడే ఉన్నా



రేషన్‌కార్డు మార్పుకోసం ఉదయం నుంచి మీసేవ వద్దనే పడిగాపులు కాస్తున్నానని గాజులరామారం డివిజన్ రోడామిస్త్రికి చెందిన సురేష్ తెలిపాడు. కార్డులో పేరు మార్పుకోసం దరఖాస్తు చేసుకొనేందుకు వచ్చానని, కంప్యూటర్స్ అప్ అండ్ డౌన్ కావడంతో ఒక్కొక్కరికి ఎక్కువ సమయం పడుతోందన్నాడు. మీసేవ కేంద్రాల్లో సరిపడ కౌంటర్స్ లేకపోవడంతోనే ఆలస్యం జరుగుతోంది. మీసేవలో కౌంటర్లు పెంచితే బాగుంటుంది.

- సురేష్, రోడామిస్త్రీనగర్

ఇంతవరకూ రాలేదు



రెండుసార్లు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు రాలేదు. మంగళవారం దరఖాస్తు చేసుకోవడానికి వెళితే మీసేవ వద్ద జనం ఎక్కువగా ఉన్నారు. కొద్దిగా జనం తగ్గిన తర్వాత వచ్చి దరఖాస్తు చేసుకోవాలి.

- లింగయ్య, గాజులరామారం

సర్వేలో పేరు లేదు



మూడు రోజుల క్రితం మీసేవలో దరఖాస్తు చేసుకునేందుకు వెళితే వెబ్‌సైట్ ఓపెన్ కావడంలేదని చెప్పారు. మంగళవారం వెళితే ప్రజాపాలన, మీ సేవ ద్వారా గతంలో దరఖాస్తు చేసుకుంటే అవసరం లేదంటూనే.. మీకు ఇష్టం ఉంటే ఇప్పుడు చేసుకోమని మీసేవ కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టంగా తెలపాలి. రేషన్ కార్డుల సర్వే మా బస్తీలో నిర్వహించారు. అందులో మా పేరు రాలేదు.

- సునీల్ రంగారెడ్డినగర్

అదనంగా వసూలు చేస్తే చర్యలు

- ఏసీఎస్ఓ కళ్యాణ్



గణేష్‌నగర్ మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన పేదలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మంగళవారం ప్రభుత్వం సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కేంద్రాలను ఆదేశించింది. దీంతో ఎంతోకాలంగా రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదల ఆశలు నెరవేరినట్లయింది. అయితే రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీసేవా కేంద్రాలకు వెళ్లిన ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కొత్త కార్డు కోసమైనా, పేర్లను అదనంగా చేర్చేందుకైనా నిర్వాహకులు దరఖాస్తు ఫారంతో కలిపి రూ. 45ల నుంచి రూ.50ల వరకు తీసుకోవాల్సి ఉంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఫారానికి రూ.10, దరఖాస్తు చేయడానికి రూ.70 నుంచి రూ.110 వరకు వసూలు చేస్తున్నారని పేరు చెప్పేందుకు ఇష్టపడని పేదలు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అదనపు వసూళ్లను అరికట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దరఖాస్తుకు కావాల్సినవి

నూతనంగా దరఖాస్తు చేసుకునే వారు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్ నివాసం ఉంటున్న విద్యుత్ బిల్లు, గ్యాస్ బిల్లు జతపరచాలి. అదేవిధంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడంతో పాటు చిరునామా మార్పుకోసం పాత రేషన్‌కార్డు నంబరు, కార్డు హోల్డర్ ఆధార్‌కార్డుతో పాటు రేషన్‌కార్డులో చేర్చాల్సినవారి ఆధార్‌కార్డు, విద్యుత్ బిల్లు, గ్యాస్ బిల్లు జతపరచాలి.

అదనంగా తీసుకుంటే చర్యలు

ఈ విషయంపై బాలానగర్ పౌరసరఫరాల శాఖాధికారి కళ్యాణ్‌ను వివరణ కోరగా రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకునే వారు సుమారు రూ.45లు నుంచి రూ. 50లు మాత్రమే మీ సేవ నిర్వాహకులకు చెల్లించాలి. అలాగే దీనికి సంబంధించిన రశీదును తప్పని తీసుకోవాలి. అదనంగా తీసుకుంటే నిర్వాహకులపై చర్యలు తప్పవు.

- కళ్యాణ్, పౌరసరఫరాల శాఖాధికారి, బాలానగర్

చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

- ఆక్రమణలను తొలగించిన అధికారులు



చెరువులో వెలసిన రేకుల షెడ్డులను తొలగిస్తున్న హైడ్రా అధికారులు

పేట్‌బషీరాబాద్, 11 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. కొంపల్లి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ సరిహద్దుల్లోని తుమ్మారు చెరువులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లో కొందరు తమ భూమి ఉందని మట్టితో చెరువును పూడ్చారు. అలా పూడ్చిన స్థలంలో కొన్ని షెడ్లు నిర్మించి, వాటిని కిరాయికి కూడా ఇచ్చారు. దీనిపై మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సర్వే నిర్వహించిన నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించారు. దీనికితోడు స్థానికంగా ఉన్న కొంతమంది చెరువులో మట్టిని నింపుతున్నారని హైడ్రా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం చెరువులో మట్టి నింపుతున్న టిప్పర్‌ను ఆర్‌డీఎఫ్, నీటిపారుదల, హైడ్రా అధికారులు పట్టుకొని పేట్‌బషీరాబద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పేట్‌బషీరాబద్ పోలీసులు మట్టిని నింపుతున్న టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు తుమ్మారు చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన రేకుల షెడ్లు, ప్రహరీని పోలీసుల సహాయంతో నేలమట్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.

కూల్చివేతలతో సరిపెడతారా?

తుమ్మారు చెరువు 44 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, సగం మేర కబ్జాకు గురైంది. దుండిగల్, గండిమైసమ్మ మండల పరిధిలోని దూలపల్లి గ్రామ ప్రభుత్వ సర్వే నంబరు 1, 2లో ఉంది. మరికొంత మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 388, 523, 524, 534, 535, 536, 537ల్లో అదేవిధంగా కాజాగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 29లో విస్తరించి ఉంది. ఈ చెరువులో వెలసిన అక్రమ షెడ్లను కూల్చివేసిన హైడ్రా, ఇరిగేషన్ అధికారులు ఇకముందు కూడా కబ్జాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు చేపడతారా? లేక కూల్చివేతలతోనే సరిపెడతారా? అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో కబ్జాకు గురవుతున్న తుమ్మారు చెరువును కాపాడి, రాబోయే తరానికి అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

అన్నార్థుల కడుపు నింపడమే లక్ష్యం

షాపూర్‌నగర్, 11 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌కి చెందిన సామాజిక కార్యకర్త ఆదినారాయణరెడ్డి మంగళవారం షాపూర్‌నగర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ అన్నార్తుల కడుపు నింపడమే లక్ష్యంగా రెండు దశాబ్దాలుగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత కే.సుభాష్, లేబర్ యూనియన్ నాయకులు కే. రాంబాబు, మహేష్, కళావతినగర్ శ్రీనివాస్, 150వ డివిజన్ అధ్యక్షుడు కే.శ్రీనివాస్, రమణారెడ్డి, శ్రీనివాస్, కే.వేణు, పర్వేజ్ అహ్మద్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఆదినారాయణరెడ్డి

సమస్యల ఉపశమనానికి ధ్యానమే మార్గం

- హైసియా సదస్సులో దాజీ



సదస్సులో పాల్గొన్న దాజీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఏఐ బాహ్య సమాచారం సేకరించి, క్రోడీకరించి మనకు అందిస్తే, అసలైన జ్ఞానం మాత్రం మన లోపల ఉన్న తెలివితేటలను ఉపయోగించుకోవడం లోనే ఉంది. అభివృద్ధి నుంచి ఆధ్యాత్మికత వేరుగా ఏమీ ఉండదు. బదులుగా, మరింత సమతుల్యమైన, అర్థవంతమైన ఉనికిని రూపొందించే పరిజ్ఞానం పొందడానికి మాత్రం ఇది కీలకం' అని అన్నారు హార్ట్‌ఫుల్‌నెస్ మార్గదర్శకులు, శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షులు దాజీ. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం జరిగిన 32వ హైసియా జాతీయ సదస్సు, అవార్డులు 2025లో పాల్గొన్నారు. 'హార్ట్‌ఫుల్ ప్రక్రియల ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగా మారడం' అనే అంశంపై మాట్లాడారు. ఏఐ అపూర్వమైన ప్రయోజనాలను తీసుకువస్తుందన్న దాజీ, ఏఐ స్వీకరణ ఇటీవలి కాలంలో అపూర్వంగా పెరిగిందన్నారు. ఇది ప్రయోజనాలతో పాటుగా అనిశ్చితి, అంతరాయాలను కూడా తీసుకువస్తుందన్న ఆయ న, గణనీయమైన రీతిలో మానసిక, భావోద్వేగ సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ యుగంలో స్పష్టత, ప్రశాంతతకు ధ్యానమే తోడ్పడతుందని ఉద్భోదించారు. ఓపెన్ ఏఐకు చెందిన పబ్లిక్ పాలసీ, పార్టనర్‌షిప్స్ లీడ్ ప్రగ్యా మిశ్రాతో జరిపిన సంభాషణలో ఆయన మాట్లాడుతూ మానవ స్పృహను కోల్పోకుండా ఏఐ యుగంలో అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించేందుకు అంతర్గత ప్రశాంతత, స్వీయ అవగాహన పై దృష్టి సారించాలన్నారు. అంతర్గత నిశ్చలతను పెంచుకోవడం ద్వారా మనం ఉత్పాదకత, సృజనాత్మకతను మెరుగుపర్చుకోగలమని చెప్పిన దాజీ, నమ్మకమనేది ఓ ప్రారంభం మాత్రమేనని, అసలైన పరివర్తన అనేది నమ్మకం నుంచి అనుభవం వైపునకు వెళ్లినప్పుడే జరుగుతుందన్నారు. ఈ సందర్భంలోనే ఒత్తిడి అనేది జీవితంలో ఓ భాగమని, కానీ దానిపై దృష్టి సారించినప్పుడు దానిని నిరోధించడం కంటే స్వీకరించడం నేర్చుకుంటారన్నారు. కార్యక్రమంలోనే దాజీ రచించిన 'ది పవర్ ఆఫ్ పారడాక్స్' పుస్తకావిష్కరణ కూడా జరిగింది. సైయెంట్ సంస్థ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్ రెడ్డి, ఐఎస్ఎఫ్ ఫౌండర్ జె ఏ చౌదరి, ఎస్‌టీపీఐ హైదరాబాద్ నుంచి కవిత పాల్గొన్నారు.

ర్యాంప్‌ను తొలగించిన అధికారులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రోడ్డును ఆక్రమించి నిర్మించిన ర్యాంప్‌ను కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం తొలగించారు. జీడిమెట్ల డివిజన్‌లోని పైప్‌లైన్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆస్పత్రివారు రోడ్డుపైన ర్యాంప్ నిర్మించారు. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉండటంతో సర్వీస్ రోడ్డు నుంచి వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలుగుతోంది. దీంతో ర్యాంప్‌ను డ్రిల్లింగ్ మిషన్‌తో మొత్తం తొలగించారు.



డ్రిల్లింగ్ మిషన్‌తో ర్యాంప్ తొలగిస్తున్న సిబ్బంది



తొలగించిన ర్యాంప్ ఇదే

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం



నర్సింగ్‌యాదవ్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): వాకింగ్‌కు వెళ్తతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై జ్ఞానేశ్వర తెలిపిన వివరాల ప్రకారం... మెట్టుగూడకు చెందిన బి.నర్సింగ్‌యాదవ్(42) మద్యానికి బానిసయ్యాడు. మద్యం మానిపించటానికి కుటుంబ సభ్యులు నర్సింగ్‌యాదవ్‌ను రెండు సంవత్సరాల క్రితం నగరంలో ఓ రిహాబిలిటేషన్ సెంటర్‌లో వైద్యం చేయిస్తున్నారు. ఇటీవల ఇంటికి అతను వచ్చాడు. ఈనెల 9వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు వాకింగ్‌కు వెళ్తతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. అతనికోసం పలు చోట్ల గాలించిన ఫలితం లేదు. దీంతో తండ్రి యాదగిరి యాదవ్ సోమవారం రాత్రి చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సుభాష్‌నగర్‌లో యువతి..



నేహ (ఫైల్)

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగానికి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన మహంకాళి పోలీస్‌స్టేషన్ పిరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురామ్ తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్‌లో నివసించే భత్తిన్‌వర్ నేహ(19) ప్యాట్నీ సేంటర్‌లోని చెన్నయ్ షాపింగ్ మాల్‌లో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తుంది. సోమవారం యథావిధిగా ఉద్యోగ నిమిత్తం చెన్నయ్ షాపింగ్ మాల్‌కు ఇంటి నుంచి వచ్చింది. సాయంత్రం వరకు పని చేసిన నేహ సాయంత్రం తరువాత తాను పనిచేసే చోట కనిపించలేదు. దీనితో షాపింగ్ మాల్ మేనేజ్‌మెంట్ నేహ తల్లి భత్తిన్‌వర్ గంగమ్మకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీనితో గంగమ్మ తెలసినవారికి ఫోన్ చేసి నేహ గురించి విచారించింది. ఆచూకీ తెలియక పోయేసరికి మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరైన ఆ యువతిని చూసినా లేక ఆచూకీ తెలిసిన వెంటనే మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్ (8712660240)కు గాని, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పరదేశీ జాన్ (8712660234)కు గాని పోలీస్‌స్టేషన్ (8712661253)కు గానీ లేక నేరుగా పోలీస్‌స్టేషన్‌లో కానీ సమచారం ఇవ్వాలని కోరారు.

తుకారాంగేట్‌లో మహిళ...



సోనీ

అడ్డగుట్ట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మీ సేవకు వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. తుకారాంగేట్ వెంకట్‌నగర్‌కు చెందిన సోనీ (25) తుకారాంగేట్‌లోని ఓ ప్రవేట్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తుంది. సోమవారం మీసేవకు వెళుతున్నాని చెప్పి బయటికి వెళ్లింది. తిరిగి ఆరోజు రాత్రి వరకు ఇంటికి రాకపోవంతో భర్త జాడి మహేష్ బంధువులు స్నేహితుల ఇళ్లలో వాకబు చేశాడు. గత్యంతరం లేకపోవండంతో భర్త అదే రోజు తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు పుష్పక్ బస్సులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జేబీఎస్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్ట్‌కు మొదటిసారిగా 6 పుష్పక్ బస్సులను బుధవారం ప్రారంభిస్తున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఇన్‌చార్జి ఈడీ రాజశేఖర్ తెలిపారు. శంషాబాద్‌లోని విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో పుష్పక్ ఏసీ సర్వీసులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. జేబీఎస్ నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రాణిగంజ్, సచివాలయం, రవీంద్రభారతి, హజ్ హౌస్, నాంపల్లి, గాంధీభవన్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్, బహదూర్‌పురా, ఆరంఘర్, శంషాబాద్‌కు మొదటి బస్సు అర్ధరాత్రి 12.55 నుంచి చివరి బస్సు రాత్రి 11.55 వరకు నడుపుతున్నట్లు తెలిపారు. రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్ట్ నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు అర్ధరాత్రి 12.50 నుంచి రాత్రి 11.50 వరకు బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

బస్సులు బయల్దేరే సమయం

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు

0:55, 3:15, 4:15, 5:15, 6:15, 7:55, 8:55, 9:55, 10:45, 11:45, 12:45, 13:45, 14: 25, 15:25, 16:25, 17:25, 18:15, 19:15, 20:15, 21:15, 21:55, 22:55, 23:55

ఎయిర్‌పోర్ట్ నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు

0:50, 1:50, 2:50, 5:10, 6:10, 7:10, 8:10, 8:50, 9:50, 10:50, 11:50, 12:40, 1:40, 14:40, 15:40, 16:20, 17:20, 18:20, 19:20, 20:10, 21:10, 22:10, 23:10, 23:50